www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | గురువారం | 31 అక్టోబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00

# కులగణన చేద్దాం..

# స్థానిక ఎన్నికలు - నిర్వహిద్దాం



- ఇది ఎక్స్రే మాత్రమే కాదు.. మెగా హెల్త్ చెకప్లాంటిది
- రాహుల్ హామీ మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- నవంబర్ 6 ప్రారంభించి 31లోగా ముగిస్తాం
- సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయి
- భవిష్యత్ జనగణనకు ఈ సర్వే ప్రామాణికం కానుంది
- ఈ మేరకు డాక్యుమెంటును కేంద్రానికి పంపుతాం
- గాంధీభవన్ లో పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వం చేపట్టబోతున్న బిసి కులగణన దేశానికే రోల్ మోడల్గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. బిసి కులగణన హామీని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణను ఆదర్శంగా నిలుపుదామని అన్నారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్లో జరిగిన ఉన్నతస్థాయి పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును

2 లో

# రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ వేయండి

**స్థానిక ఎన్నికల అంశంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**



హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చే యాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్లను త్వరగా తేల్చితే స్థానిక ఎన్నికల్లో లబ్ధి ఉంటుందని పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభ వించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్. కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పుడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు.

# విచారణకు హాజరైన రాజ్ పాకాల

**జనవాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు కేటీఆర్ బావమరిది**



హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : జన్వాడ ఫామ్ హౌస్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. తన న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. ఇటీవల పోలీసులు ఆయనకు పార్టీ కేసుకు సంబంధించి విచారించాలని నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. జన్వాడలోని రిజర్వ్ కాలనీలోని తన ఫామ్హౌస్లో రాజ్ పాకాల శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. అయితే, పెద్ద శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు పోలీసులు ఫామ్హౌస్కు చేరుకుని సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించారు. దాంతో పోలీసులు డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల్లో రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు తేలింది. ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగానే రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు ఇవ్వడంతో నిన్న విచారణకు హాజరయ్యారు.

# వెనుకబడిన కులాలపై భారాసవి మొసలి కన్నీళ్లు

**ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా ఆ పార్టీ నేతల తీరు రాష్ట్ర ప్రభుత్వ కులగణన నిర్ణయం చారిత్రాత్మకం : మంత్రి కోమటిరెడ్డి**



హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో కులగణన ప్రక్రియను చేప ట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. భారాస నేతలు ప్రభుత్వాన్ని విమ ర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన వారిపై భారాసకు ప్రేమలేదన్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్గా బలహీనవర్గాలకు చెందిన వ్యక్తినే కాంగ్రెస్ పార్టీ నియమిం చిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశా రు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూ.. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. మేనిఫెస్టోలో ప్రక టించని కార్యక్రమాలను చేపడుతున్నామన్న విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తించాలని హితవు పలికారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ దోచుకోవడమే ఎజెండా పెట్టుకుని అన్ని వర్గాలను మోసం చేశాడన్నారు. ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు గుండా ల్లా వ్యవహరిస్తూ అందినకాడికి దోచుకున్నా రన్నారు. అందుకే వారికి గత ఎన్నికల్లో ప్రజలు గట్టిబుద్ధి చెప్పారన్నారు.



'మెతుకు సీమ ' పాఠకులకు, ప్రకటనకర్తలకు, ప్రజలకు

**దీపావళి పండుగ శుభాకాంక్షలు**

**సెలవు..**

పండుగ సందర్భంగా అనగా గురువారం కార్యాలయానికి సెలవు కావున శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం

# కేసీఆర్ పేరు చెరిపేయలేం

## స్వరాష్ట్రానికై పదవులను వదిలేసిన ఘనత ఆయనది

**కేసులకు భయపడకండి.. పార్టీ అండగా ఉంటుంది : కేటీఆర్**



హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : పదవుల కోసం రేవంత్ రెడ్డి పరితపిస్తున్నప్పుడు కేసీఆర్ ఉన్న పదవే వదిలేశారని బారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. "ఉద్యమకారులపై గన్ను ఎక్కు

2 లో

**నవంబర్ 10న గ్రూప్ -3 హాల్ టికెట్లు**

2 లో



# కులగణన చేద్దాం..స్థానిక ఎన్నికలు - నిర్వహిద్దాం

కేంద్రానికి పంపుతామని వివరించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా పక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. నవంబర్ 6 నుంచి తెలంగాణలో కులగణన పక్రియను ప్రారంభించ నున్నారు. దేశంలో తొలిసారిగా ఇక్కడ కులగణన చేపట్టనున్నారు. నవంబర్ 6న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. ఈమేరకు గాంధీ భవన్లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలో కులగణన సర్వేను హైకోర్టుకు అందిస్తామన్నారు. రాహుల్ ఇచ్చిన మాటను నెరవేర్చబోతున్నామన్నారు.స్యల రాహుల్ ప్రధాని కావడానికి తెలంగాణ మోడల్ దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రు లు తెలిపారు. త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు



ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్లో దేశమంతా తెలంగాణను అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కులగణన సర్వేను కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న విషయంగా తీసుకుందన్నారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు మెగా హెల్త్ చెకప్ లాంటిదన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ అన్ని పరిస్థితులు చూశారు... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేయాలని నిర్ణయించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ 2న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలోపు సమగ్ర ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేస్తామన్నారు. కులగణనపై నవంబర్ 5 లేదా 6 న రాష్ట్రస్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేస్తామని చెప్పారు. కేంద్రం చేపట్టబోయే జనగణనలో ఓబీసీ కులగణను ఎ చేర్చాలని కోరుతామన్నారు. ప్రభుత్వ ఆదాయన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచుతామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన పక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 50 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణలో కులగణన పక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. భారాస నేతలు ప్రభుత్వాన్ని విమర్శించ డమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన వారిపై భారాసకు ప్రేమలేదన్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్గ బలహీన వర్గాలకు చెందిన వ్యక్తినే కాంగ్రెస్ పార్టీ నియమిం చిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూ.. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించని కార్యక్రమాలనూ చేపడుతున్నామన్న విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తించాలని హితవు పలికారు.

## కేసీఆర్ పేరు చెరిపేయలేం

మొదటిపేజీ తరువాయి పెట్టినప్పుడు కేసీఆర్ ప్రాణాన్నే ఫణంగా పెట్టారు. తెలంగాణను చంపేందుకు రేవంత్ బ్యాగులు మోసిన సమయంలో.. ఆయన రాష్ట్ర భవిష్యత్తుకు ఊపిరి పోశారు. కేసీఆర్ అంటేనే తెలంగాణ చరిత్ర.. మీరా ఆయన పేరును తుడిచేది?" అని కేటీఆర్ పేర్కొన్నా రు. మూసీపై ముందుకు.. కొనుగోళ్లపై వెనక్కు అని కేటీఆర్ విమర్శించారు."రామన్నపేటకు రైరై.. కొనుగోలు సెంటర్లకు నైనై. దామగుండం ధనాధన్.. ధాన్యం కొనుగోళు డాండాం. కొనుగోళ్లకు దిక్కులేదు.. కాంగ్రెస్ కోతలకు లెక్కలేదు. దళారులకు దండిగా.. రైతన్నలకు దండగా ఎద్దేడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడదు" అని 'ఎక్స్'లో పోస్టు చేశారు. కేసులకు భయపడకండి పార్టీ అండగా ఉంటుంది. కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజల తరఫున నిరంతరం పోరాడాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఎన్నికేసులు పెట్టినా బీఆర్ఎస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడని బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం కన్వీనర్ వరదా భాస్కర్ ముదిరాజ్ను పోలీస్ స్టేషన్కు పిలిపించి వన్ టౌన్ సీఐ చితకబాదారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భాస్కర్కు ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. అంతకు ముందు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయ గౌడ్ ప్లలె రవికుమార్ తదితరులు పోలీస్ స్టేషన్లో బైఠాయించి నిరసన తెలిపారు. సీఐ క్షమాపణ చెప్పడంతో నిరసన విరమించారు. అనంతరం జైల్లో ఉన్న బీఆర్ఎస్ నేత శ్రీకాంత్ గౌడ్ను కలిసి పరామర్శించారు.

## నవంబర్ 10న గ్రూప్ -3 హాల్ టికెట్లు

హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో గ్రూప్-3 అభ్యర్థులు కు కీలక అప్డేట్ వచ్చింది. న వంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రక టించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తాజాగా పూర్తి షెడ్యూ ల్ను విడుదల చేసింది. రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహించనుండగా.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1బీ మధ్యాహ్నం నవంబర్ 10న గ్రూప్- 3 హాల్టికెట్లు 3 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్ -2 నిర్వహించనున్నారు. అలాగే, నవంబర్ 18న పేపర్ 3 పరీక్షను ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహిస్తారు. నవంబర్ 103 హాల్ టికెట్లు అందుబాటులోకి రానున్నాయి. గ్రూప్ 3 పరీక్ష మొదటి సెషన్కు ఉదయం 8.30గంటల నుంచి, రెండో సెషన్కు మధ్యాహ్నం 1.30గంటల లోపే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్లో 9.30గంటలకు, మధ్యాహ్నం సెషన్లో 2.30గంటలకు గేట్లు మూసివేస్తామని.. ఆ తర్వాత ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని తేల్చి చెప్పారు. సెలక్షన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్టికెట్లను, క్వశ్చన్ పేపర్లు జాగ్రత్త చేసుకోవాలని టీజీపీ ఎస్సీ సూచించింది. డూప్లికేట్ హాల్టి టికెట్లను తర్వాత జారీ చేయబోమని స్పష్టం చేసింది.

## నవంబర్లో మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు



హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు ఉంది. నవంబర్లో మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఒకే దఫాలో జరుగుతుండగా, ఝార?ండ్ ఎన్నికలు రెండు దఫాల్లో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది.మహారాష్ట్ర ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్లు ఉన్నాయి. జాబితాలో కేసీ వేణుగోపాల్, అశోక్ గెహ్లాట్, ముకుల్ వాస్నిక్, డీకే శివకుమార్, సచిన్ పైలట్, రణ్దీప్ సుర్జేవాలా, జి. పరమేశ్వర, ఎంబీ పాటిల్, కన్హయ కుమార్, అల్కా లాంబా తదితరులు కూడా ఉన్నారు.

## మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు



హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు తన కుర్చీని కాపాడుకోవాలని... పక్కనున్న వాళ్లు తనను ఫినిష్ (రాజకీయంగా) చేయకుండా జాగ్రత్తపడాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. తనను దించేయకుండా ఆయన అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల కాలనీని చూస్తే రాజమౌళి సినిమాను తలపిస్తుందన్నారు. మూసీ పరీవాహక బాధితులకు మల్లన్న సాగర్ బాధితులకు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి భూముల్లో ఇళ్లు కట్టివ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు పాదయాత్రకు సిద్ధమని, హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దామని, అయితే రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్షతోనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తమను డీల్ చేయడం పక్కన పెట్టి తన కుర్చీని కాపాడుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాదైనా ఆరు మంత్రి పదవులు నింపలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీకి వంద సీట్లు ఖాయమన్నారు.

## ఉద్యోగులకు డీఏను పెంచిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి సందర్భంగా శుభవార్త అందించింది. ఉద్యోగులకు డియర్నెస్ అలవెన్స్ను (డీఏ) 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2022 జులై 1వ తేదీ నుంచి వర్తిస్తుందని వెల్లడించింది. నవంబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై 1 నుంచి 2024 అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులకు డీఏ బకాయిలను 17 సమాన వాయిదాల్లో చెల్లించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు పది శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. మిగిలిన 90 శాతాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లిస్తారు. రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలను 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## హైడ్రాకు మేం వ్యతిరేకం కాదు - కూనంనేని



హైదరాబాద్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ ప్రక్షాళనకు, హైడ్రాకు తాము వ్యతిరేకం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. అయితే వాటితో పేదలకు ఇబ్బందులు కలిగించవద్దని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కరీంనగర్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మూసీకి దగ్గరలో ఒక అపార్ట్మెంట్ కట్టి పేదలకు భరోసా కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు.


దీపావళి శుభాకాంక్షలు
Happy Diwali
ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, ప్రజాప్రతినిధులకు,
శ్రేయోభిలాషులకు, బందుమిత్రులకు, దీపకాంతుల జ్యోతులతో...
సిరిసంపదల రాసులతో... టపాసుల వెలుగులతో...
మీకు మీ కుటుంబ సభ్యులకు
దీపావళి శుభాకాంక్షలు
ఉప్పల శ్రీనివాస్ గుప్త PCC ప్రచారకమిటి
కో-కన్వీనర్ Ex టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తెలంగాణ ఛైర్మన్,
అంతర్జాతీయ వైశ్యా పెడరేషన్ తెంగాణ రాష్ట్ర అధ్యక్షులు


దీపావళి శుభాకాంక్షలు
కొండాపూర్ మండల ప్రజలకు, అధికారులకు,
అనధికారులకు, ప్రజాప్రతినిధులకు,
శ్రేయోభిలాషులకు, బందుమిత్రులకు,
దీపకాంతుల జ్యోతులతో... సిరిసంపదల రాసులతో...
టపాసుల వెలుగులతో... మీకు మీ కుటుంబ సభ్యులకు
దీపావళి శుభాకాంక్షలు
Mettu Bharani Sai
Health Point Medical, Sangareddy


కొండాపూర్ మండల ప్రజలకు, అధికారులకు,
అనధికారులకు, ప్రజాప్రతినిధులకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు పాఠకులకు
లక్ష్మీ కాంతులతో సిరి ఇంట చేరంగ,
మన ఇంటకురవంగ, వచ్చెను
దీపావళి పండగ తెచ్చెను ఆనందం నిండుగా ...
మీ శ్రేయోభిలాషి...
దీపావళి శుభాకాంక్షలు


దీపావళి శుభాకాంక్షలు
GSTIN: 36AQYPT6441QZ1
Cell: 7386845498
శివ పార్వతి
సీడ్స్ & పెస్టిసీడ్స్, ఫర్టిలైజర్స్
Shop No: 10
మం॥ కొండాపూర్, సంగారెడ్డి జిల్లా.
కొండాపూర్ మండల ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు,
మిత్రులకు పాఠక ప్రేక్షకులకు నరకాసురుని
వదించి నరులందరి జీవితాలలో వెలుగును
నింపిన మాత సత్య శౌర్యానిక
చెడుపైమంచి విజయానికి ప్రతి ఈ దీపావళి పండగ


దీపావళి
శుభాకాంక్షలు
చౌటకూర్ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు
నత్తి దశరథ్
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
మం॥ చౌటకూర్, సంగారెడ్డి జిల్లా


దీపావళి శుభాకాంక్షలు
Happy Diwali
FESTIVAL OF LIGHT
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
నరకాసురుని వదించి నరులందరి జీవితాలలో
వెలుగును నింపిన మాత సత్య శౌర్యానిక
చెడుపైమంచి విజయానికి ప్రతి ఈ దీపావళి పండగ
దీపావళి శుభాకాంక్షలు
సడకుల కుమార్
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ - సదాశివపేట
సంగారెడ్డి నియోజకవర్గం


HAPPY Diwali
దీపావళి శుభాకాంక్షలు
కొండాపూర్ మండల ప్రజలకు, అధికారులకు,
అనధికారులకు, ప్రజాప్రతినిధులకు,
శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు,
దీపకాంతుల జ్యోతులతో...
సిరిసంపదల రాసులతో...
టపాసుల వెలుగులతో...
మీకు మీ కుటుంబ సభ్యులకు
దీపావళి శుభాకాంక్షలు


దీపావళి శుభాకాంక్షలు
కొండాపూర్ పట్టణ ప్రజలకు, అధికారులకు,
అనధికారులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు
పాఠక ప్రేక్షకులకు ఈ దీపావళి
మీకు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు
సరికొత్త వెలుగులతో మీ జీవితం ప్రకాశించాలని
మనసార కోరుకుంటూ...
మీకు మీ కుటుంబ సభ్యులకు
దీపావళి శుభాకాంక్షలు
WITH BEST COMPLEMENT'S


దీపావళి శుభాకాంక్షలు
GOVERNMENT OF TELANGANA
కొండాపూర్ పట్టణ ప్రజలకు, అధికారులకు,
అనధికారులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు
పాఠక ప్రేక్షకులకు ఈ దీపావళి మీకు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు
సరికొత్త వెలుగులతో మీ జీవితం ప్రకాశించాలని మనసార
కోరుకుంటూ... మీకు మీ కుటుంబ సభ్యులకు
రెవెన్యూ రిజిస్ట్రేషన్ & స్టాంపులు, సమాచార, సంకేతిక,
ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ శాఖ కార్యాలయము
కొండాపూర్ మండలం, సంగారెడ్డి జిల్లా.


దీపావళి శుభాకాంక్షలు
చౌటకూర్ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు
దుర్గ రెడ్డి
PACS చైర్మన్ ముదిమాణిక్యం
పుల్కల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

# ఓల్డ్ బస్టాండ్ ఆ మజాకా

**- మంగళవారమే దీపావళి అన్నట్టుగా సందడిగా మారిన సంగారెడ్డి ప్రాంతం**




సంగారెడ్డి,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : దీపావళి పండుగ ఈ నెల 31వ తేదీ ఉండడంతో సంగారెడ్డి పట్టణంలో మంగళవారమే దీపావళి అన్నట్టుగా సంగారెడ్డి ఓల్డ్ బస్ స్టాండ్ ప్రాంతం మొత్తం సందడిగా పబ్లిక్ జనసంచారంతో బాణసంచా దుకాణాలతో దీపాంతుల దుకాణాలతో ఆ లైటింగ్ సిస్టంతో సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ ప్రాంతం మొత్తం వావ్ అన్నట్టుగా అందంగా కనిపిస్తుంది.

---

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి**




పుల్కల్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి అధిక లాభాలు పొందాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి అన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని. గొంగులూరు, ఈ సోజిపేట్, మింపుర్, ముద్దాయి పేట గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరువాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రతి రైతు తమ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి అధిక లాభాలు పొందాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనేందుకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అలా కాకుండా తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు కావున రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్ బోయిని శ్రీనివాస్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## రత్నపురి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ




హత్నూరఅక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : మెతుకు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31 పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని తుర్కలఖనపూర్ గ్రామ శివారులోని రత్తపురి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి సందర్భంగా రత్నపురి యూనివర్సిటీ విద్యాసంస్థల డైరెక్టర్ డాట్ల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కళాశాల నుండి 500 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది కళాశాల నుంచి మల్కాపూర్ చౌరస్తా వరకు మల్కాపూర్ చౌరస్తా కళాశాల వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నినాదాలతో నిర్వహించి ఏక్తా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐక్యమత్యమే మహాబలమని నేటి యువత విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నపురి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ కల్నల్ విఆర్ఆర్ డాట్ల, ఏవో రఘు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## కౌడిపల్లి మండలానికి చెందిన క ట్రోత్ సుమలత కు ఆర్థిక సహాయం అందించిన మంత్రి కోమటిరెడ్డి



కౌడిపల్లి,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : కౌడిపల్లి మండలం సాల్బతపూర్ బుద్య తండా గ్రామానికి చెందిన కాట్రోత్ సుమలత కు ఎంబిబిఎస్ సాధించడం జరిగింది. ఆమె ఆర్థిక పరిస్థితిని కోసం సాక్షిలో వచ్చిన కథనాన్ని స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి తల్లిదండ్రులను అమ్మాయిని సంప్రదించి సూరబి ఎంబిబిఎస్ కాలేజీలో సాధించిన సందర్భంగా తక్షణ సాయం కింద రెండు లక్షల ఫీజు చెల్లించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు 5 సంవత్సరాల వరకు కాలేజీ ఫీజు ఫ్రీగా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస రావు ఎస్టీ సెల్ అధ్యక్షులు పుల్ సింగ్, వై . శ్రీనివాస్ రెడ్డి తదిర్లు పాల్గొనడం జరిగింది.

## టీపీటీఎఫ్ సదాశివపేట మండల శాఖ సర్వసభ్య సమావేశం




సదాశివపేట,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : బుధవారం నాడు సదాశివపేట మండల టిపిటిఎఫ్ తెలంగాణ ప్రోగ్రెసే ల్ టీచర్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం మైనార్టీ గురుకుల పాఠశాల సదాశివపేటలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల శాఖ కమిటీ ఎన్నికలు నిర్వహించడమైనది. ఎన్నికల అధికారిగా టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మయ్య యాదవ్ పరిశీలకులుగా సోమశేఖర్ ఆధ్వర్యంలో ఈ క్రింది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది. అధ్యక్షులుగా శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, ఉపాధ్యక్షులుగా జయకృష్ణ, నసీర్, మహేంద్ర, శశికళ, శ్రీధర్ ,చరణ్ కుమార్, ప్రవీణ్ జిల్లా కౌన్సిలర్స్ భూమి శ్రీనివాస్ కిష్టయ్య ప్రవీణ్ కుమార్ గోపి నాయక్ ఇట్టి తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకుల నిర్మాణానికి స్థలం పరిశీలన చేసిన చైర్మన్ అశోక్ గౌడ్



నర్సాపూర్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : అమృత్ పథకము ద్వారా పట్టణములో మంచినీటి సరఫరా కొరకు కొత్తగా 700KL ట్యాంకు మరియు 600kl ట్యాంకు రెండు నిర్మాణం చేయుట కొరకు నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అశోక్ గౌడ్ గారి ఆద్వర్యంలో 04వ వార్డులో గల లింగమయ్య గుడి వద్ద మెదక్ రోడ్డు గల స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ ట్యాంకులు పూర్తయితే నర్సాపూర్ పట్టణంలో నీటి ఎద్దడి పూర్తిగా తీరనుంది. ఇట్టి కార్యక్రమములో వైస్ చైర్ పర్సన్ నయీముద్దీన్ గారు, గౌరవ కౌన్సిలర్లు సంఘసాని సురేష్ గారు, ఎరుకల యాదగిరి , వార్డు మెంబెర్స్ పరుశురాం రెడ్డి, రణదీప్, జవాన్ ఎల్లం తదితలు పాల్గొనడం జరిగింది.

---

## కన్నుల పండుగగా భవన్స్ దివాళి మేళా

**- పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు**




రామచంద్రాపురం,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం లోని భేల్ టౌన్షిప్ లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్లో మంగళవారం సాయంత్రం మిలాప్ స్నేహ సమ్మేళన్ - 2024 దివాళి మేళాను ప్రిన్సిపాల్ ఉమా శాస్త్రి ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భవన్స్ హైదరాబాద్ కేంద్ర చైర్మన్ గోపాలకృష్ణన్, భేల్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గోపాల కృష్ణన్ మాట్లాడుతూ భేల్ భవన్స్ పాఠశాల ప్రతి సంవత్సరం దీపావళి పండుగ ముందు మేళాను ఘనంగా నిర్వహిస్తున్నదని అన్నారు. విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉపాధ్యాయులు, యాజమాన్యం అంగరంగ వైభవంగా మేళా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉమా శాస్త్రి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సహాయ సహకారాలతో ఈసారి కూడా దివాళి మేళాను ఘనంగా నిర్వహించామని అన్నారు. మేళాలో సుమారు 110 స్టాల్ల తో విద్యార్థులు గేమ్స్ మరియు వివిధ రకాల తినే పదార్థాలను స్టాల్ల లో ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, భేల్ ప్రాంతవాసులు మేళాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేళా సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు అక్కడికి వచ్చిన వారందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం లక్కీ డ్రా వివిధ విభాగాలలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణి, హెడ్ మిస్సెస్ భానునిర్మల తదితరులు పాల్గొన్నారు.

---

## బీసీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేత

**- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్**



నర్సాపూర్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి పట్టణం యందు తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషనర్, జి నిరంజన్ అధ్యక్షతన సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, మెదక్ జిల్లా కలెక్టర్, వల్లూరి క్రాంతి, మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్, ఆధ్వర్యంలో నిర్వహించిన బి.సి రిజర్వేషన్ల తమాషా ఖరారు చేయు బహిరంగ విచారణ కార్యక్రమంలో స్థానిక నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ దుర్గప్ప, అశోక్ గౌడ్, హాజరై, బీసీలకు ప్రభుత్వ పథకాలలో మరియు చట్టసభల్లో రిజర్వేషన్లు ధమాషా ప్రకారం కల్పించాలని తెలియజేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి సందర్భంగా చైర్మన్ దుర్గప్ప, అశోక్ గౌడ్ మాట్లాడుతూ, దేశ జనాభాలో 56% మించి ఉన్న బీసీలు రిజర్వేషన్లలో లోపం వల్ల ఇటు అసెంబ్లీ పార్లమెంట్లో ఉన్నత పదవులు పొందలేకపోతున్నారు. 16 రాష్ట్రాలలో నుండి ఒక్క బీసీ ఎంపీ కూడా ప్రాతినిధ్యం వహించడం లేదు. కాబట్టి బీసీలకు దమాషా ప్రకారము చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అన్ని రంగాల్లో అనగా విద్య, ఉద్యోగ, రాజకీయ, ఇతర మౌలిక రంగాలలో బీసీ కులస్తులకు ప్రాధాన్యత పెరిగి వారి ఉన్నతికి సహకరించే వారవుతారని కాబట్టి ఇట్టి సందర్భంగా బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరిగింది.

# కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగాఉంటా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి




నర్సాపూర్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు. కుల్చారం గ్రామానికి చెందిన శేఖర్ గత మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తూ భవనం పై నుండి కిందపడి మృతి చెందడం జరిగింది. మృతునికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి వుండటం వలన రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు మంజూ రైంది . కాక బీ ఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ ఇన్సూరెన్స్ కు నామినీగా భార్య పద్మ వుండగా మృతుని భార్యకి రూ 2,00000/బిరెండు లక్షలు ఇన్సురెన్స్ చెక్కు ను ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి నర్సాపూర్ పట్టణంలోని ఆమె నివాసంలో అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు కరంట్ రాజాగౌడ్, చెన్నయ్య, ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు ఏ.ఆంజనేయులు,గ్యాస్ కృష్ణ , పాంద్ర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

---

# తండ్రి జ్ఞాపకార్ధం సందర్భంగా కూతురు మున్సిపాల్ సిబ్బందికి చీరల పంపిణీ




నర్సాపూర్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ పట్టణంలో కీర్తిశేషులు ఉప్పరి సత్యనారాయణ గారి జ్ఞాపకార్థం వారి కూతురైన అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ వారి తండ్రి జ్ఞాపకార్థం మున్సిపల్ సిబ్బందికి చీరలు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ గారి చేతుల మీదగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ మధుసూదన్, కౌన్సిలర్ సంఘసాని సురేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, మున్సిపల్ సిబ్బంది అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# భేల్ ఈడిని కలిసిన ఎస్సి అసోసియేషన్ సభ్యులు



రామచంద్రాపురం,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : భేల్ ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేందర్ ఆధ్వర్యంలో బుధవారం బిహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బికే రాజాను కలిసి పూల మొక్కను అందించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈడి జన్మదినం సందర్భంగా ఎస్సీ అసోసియేషన్ సభ్యులు ఈడీ ని ప్రత్యేకంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొడాలి సురేష్ , కోశాదికారి నర్సింహులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

# భారతినగర్ లో నూతన సబ్ స్టేషన్

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : భారతినగర్ డివిజన్ పరిధిలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతినగర్ డివిజన్ పరిధిలోని బీడీఎల్ కాలనీలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 6 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు నగేష్, పరమేష్, ఐలేష్, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, ఏడిఈ దుర్గాప్రసాద్, ఏయ్ సంజీవ రావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

---

# పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ చంద్ర శేఖర్ కు ఘనంగా వీడ్కోలు

### - అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం అని, నాడు పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ చంద్ర శేఖర్ కు అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్ ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో అదనపు ఎస్పీమాట్లాడుతూ.. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన చంద్ర శేఖర్ 1983లో అప్పటి మహబూబ్ నగర్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్ నియామకమై, గడిచిన 42 సంవత్సరాలుగా మహబూబ్ నగర్, వికారాబాద్ మరియు సంగారెడ్డి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో మరియు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో విధులు నిర్వహించడం జరిగింది. తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని, సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున అతనికి, అతని కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్స్ వెంకటేశం, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ. రామరావ్ మరియు ఆర్.ఎస్.ఐ. బి. హన్మంత్ రెడ్డి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగనన చేపట్టి జనాభా తమాషా ప్రకారం కులాలవారీగా రిజర్వేషన్లు కల్పించండి

- బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలి
- కల్లుగీత వృత్తిలోకి ఇతర కులస్తులను అనుమతించవద్దు
- జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా సంగారెడ్డి కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించవలసిన రిజర్వేషన్లు దామాషా ను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణ కోసం వచ్చిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిటీ సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్ , బాలలక్ష్మిలను కలిసి, కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు గౌడ సంక్షేమం పైన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ జిల్లాలో ఇప్పటికే అభివృద్ధిలో ఉన్న రాజకీయ పదవులు అనుభవిస్తున్న కులాలను బీసీలలో చేర్చడం వల్ల గౌడ కులస్తులకు దక్కవలసిన రాజకీయ పదవులు దక్కకుండా తీవ్ర అన్యాయం జరుగుతుందని, జరగబోయే సమగ్ర కుల గణన సందర్భంగా కులాల వారిగా జనాభాను లెక్కించి జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కమిషన్ కోరారు. గత పది సంవత్సరాల నుండి బీసీ కార్పొరేషన్ నుండి ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వకపోవడం, కల్లుగీత కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కల్లుగీత కార్పోరేషన్ వెంటనే చైర్మన్ నియమించాలని, బీసీ కార్పొరేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న గౌడ యువ సంఘాలకు 30 లక్షల చొప్పున సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ఈత తాటి చెట్ల పెంపకానికి, గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఐదు ఎకరాల భూమి సర్టిఫికెట్లకు వెంటనే పొజిషన్లు చూపించాలని, 560 జీవో ప్రకారం ఇప్పటికీ ఇవ్వని అన్ని సొసైటీలకు ఐదు ఎకరాల చొప్పున ప్రభుత్వ భూమి ఇవ్వాలని లేనిచో ప్రభుత్వమే కొనివ్వాలని ఆయన అన్నారు. కల్లు దుకాణాలపై దాడులు చేస్తున్న వారిని శిక్షించే విధంగా రక్షణ చట్టం ఎస్సీ ఎస్టీ తరాలు తీసుకరావాలని, కల్లు గీత వృత్తిలోకి, ఇతర రెడ్డి కులస్తులను అనుమతించవద్దని నూతన గ్రామపంచాయతీలకు కొత్త కళ్ళు దుకాణాలు అనుమతించాలని, నీరా స్టాల్స్ ను పెట్టుకునే విధంగా అన్ని జిల్లాల్లో అవకాశం కల్పించాలని, దశలవారీగా మద్య నిషేధాన్ని అమలు చేసి అక్రమ బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని కళ్ళు గీత వృత్తికి రక్షణ కల్పించి గౌడ కులస్తుల ఉపాధిని కాపాడాలని వారి సంక్షేమానికి తగిన నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయన కమిషన్ కోరారు. అన్ని చేతి వృత్తిదారులు అందరూ అభివృద్ధి చెందే విధంగా వృత్తులను ఆధునికరించడం కోసం. బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్ పందుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌడ పెద్దలు పూసల లింగా గౌడ్ డాక్టర్ రాజు గౌడ్, నరసింహ గౌడ్, రాజా గౌడ్, రంగా గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్ ప్రతాప్ గౌడ్, నాగరాజు గౌడ్ అశోక్ గౌడ్, వెంకటేశం గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, పవన్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, రామా గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

---

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కోసమే బీసీ కమిషన్ ఏర్పాటు

### - నిరంజన్ బీసీ కమిషన్ చైర్మన్



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి కలెక్టరేట్లో బీసీ కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై కుల సంఘాల నాయకులతో బహిరంగ విచారణ బీసీల అభివృద్ధి కోసం కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుంది. స్థానిక సంస్థలలో బీసీలకు జనాభా ప్రతిపదికన రిజర్వేషన్ల కోసమే కమిషన్ ఏర్పాటు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా బీసీలకు సముచిత స్థానం కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు కోసం ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ కుల సంఘాలతో నిర్వహిస్తున్న బహిరంగ విచారణ కార్యక్రమాలలో భాగంగా బీసీ కమిషన్ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లోని ఆడిటోరియంలో బీసీ కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు, ఇతర సంఘాల ప్రతినిధులతో బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. బీసీ కమిషన్ చైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు రాయపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ , బాలలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో జరగకపోవడం వల్ల స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు భారీగా పేరుకుపోయి స్థానిక సంస్థలలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించడం కోసం బీసీ కమిషన్ ఏర్పాటుచేసి ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ కుల సంఘాల నాయకుల అభిప్రాయాలు సేకరణ కోసం నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో కుల గణన కార్యక్రమం సైతం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా సేకరించిన అభిప్రాయాలు మేరకు ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పించి బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించేలా చర్యలు చెప్పడం ఉన్నట్టు తెలిపారు. బీసీ కమిషన్ బీసీల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటయింది అన్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీసీలకు జనాభా ప్రాతిపదికన అందేలా చేయడం కోసం బీసీ కమిషన్ కృషిచేయునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారం చేయడం కోసం కమిషన్ ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమని బీసీలు సామాజిక ఎదుగుదల కోసం ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందని కమిషన్ కు కుల సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు తమ తమ అభిప్రాయాలను తెలిపి బీసీ సంక్షేమం కోసం తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, ఏం. నగేష్, మహ్మద్ హామీద్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



సిద్దిపేట స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరసనగండ్ల గ్రామ శివారులో సోమిరెడ్డి గణపతి రెడ్డి వ్యవసాయ షెడ్డులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 05 ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 6,620/- వేల రూపాయలు, 2 మోటార్ సైకిల్లు, 4 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.

# డిక్కీ ఎస్బిఐ ఆధ్వర్యంలో 20 మంది నిరుద్యోగ యువకులకు విద్యుత్ వాహనాలు

- యువకులు స్వయం ఉపాధితో ఎదగాలి
- డిక్కీ తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ దాసరి అరుణ, డిక్కీ రాష్ట్ర కోఆర్డినేటర్ నారాయణ




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 31 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లాకు చెందిన పండుగా భానుతేజ కు విద్యుత్ వాహనం అందజేసిన డిక్కీ ఎస్బిఐ ప్రతినిధులు దలిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కీ), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తో కలిసి ఉపాధి సృష్టి దిశగా కీలకమైన చర్యలను చేపట్టింది. సోమవారం, హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ ఎస్సీ మరియు ఎస్టీ యువతకు 20 విద్యుత్ వాహనాలను డిక్కీ అందజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ కుమార్ రోహిత్ డీజీఎం ఏవో సైబరాబాద్. ఈ కార్యక్రమం విజయవంతమని అన్నారు. డిక్కీ తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ దాసరి అరుణ బృందం, 20 మంది నిరుద్యోగ యువతకు 20 విద్యుత్ వాహనాలను అందజేసిన విషయం ప్రస్తావించి, ఇందులో 8 మంది మహిళలు ఉండటం మహిళా సాధికారతకు నిదర్శనమని చెప్పారు. సమావేశంలో దాసరి అరుణ, రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి నారాయణ మాట్లాడుతూ ఓహెచ్ఎమ్ కార్ కంపెనీతో ఐదేళ్ల ఒప్పందం ఉన్నట్లు తెలిపారు. మహిళా లబ్ధిదారులను ప్రాధాన్యతను కలిగిన క్రమంలో ఎంపిక చేసి, 100 వాహనాలను పంచాలని ప్రణాళికలు ఉన్నట్లు తెలిపారు. ప్రథమ దశలో 20 వాహనాలను ఎస్సీ/ఎస్టీ వర్గాలకు విజయవంతంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖులు డి.రమేష్ రెడ్డి ఓహెచ్ఎమ్ బిజినెస్ హెడ్ (ఓహెచ్ఎమ్ కంపెనీ ప్రతినిధి), ఎస్‌బిఐ ప్రతినిధులు కుమార్ రోహిత్ (డిజిఎం), వి. వెంకట నారాయణ (ఏజిఎం), వి. సోమశేఖర్ (ఏజిఎం SMECC సైబరాబాద్), ఎ. ప్రవీణ్ కుమార్ (సిఎం క్రెడిట్), ఎ. అజయ్ రామ్ ప్రకాష్ (సిఎం సాంక్షన్ ఆఫీసర్), కె. చంద్రశేఖర్ (నందగిరి హిల్స్ బ్రాంచ్ మేనేజర్), మరియు టి. వెంకట అభిషేక్ (డెస్క్ ఆఫీసర్ క్రెడిట్) (నందగిరి హిల్స్ బ్రాంచ్ నుండి మొత్తం ప్రక్రియను పర్యవేక్షించారు డిక్కీ ప్రతినిధులు మాదారం సుదర్శన్,శేషగిరి హరిబాబు, పిట్ల బాలరాజు (రాష్ట్ర కాంట్రాక్టర్స్ హెడ్), అరుణ్ మీసాల (నెక్స్ట్ జెన్ కన్వీనర్), నర్ర ఆర్తి, సంపూర్ణ, ఇంద్రకాంత్ (రాష్ట్ర కాంటాక్ట్ వెర్టికల్ ఇన్‌ఛార్జ్), రవి నాయక్, భాను తేజ మరియు లబ్ధిదారులు సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం రాంసాన్ పల్లికి చెందిన పండుగా భాను తేజ విద్యుత్ వాహనాన్ని డిక్కి ఎస్బిఐ ప్రతినిధులు అందజేశారు.






























Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com